# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**●రంపచోడవరం శాసనసభ్యురాలు శిరీష దేవి**

**గంగవరం ,పెన్ పవర్, సెప్టెంబర్ 1** :మన్యంలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రాణ నష్టం జరగకుండా ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని అదేవిధంగా విలీన మండలాల ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని రంపచోడవరం ఎమ్మెల్యే శిరీష దేవి సూచించారు మన్యం ప్రాంతంలో కొండచరియలు విరిగిపడే అవకాశాలు ఎక్కువగా ఉన్నందున ప్రజలందరూ సురక్షిత ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే శిరీష దేవి కోరారు. అలాగే కొండ వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయని అత్యవసరమైతే తప్పితే కొండవాగులు దాటవద్దని సూచించారు. నియోజకవర్గంలో ఎటువంటి ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.




# పెన్ పవర్
9 YEAR ANNIVERSARY
## ఉభయ గోదావరి
కాకినాడ - డా॥ అంబేద్కర్ కోనసీమ - తూర్పుగోదావరి - పశ్చిమ గోదావరి - ఏలూరు


# సెలయేర్ల వద్ద సచివాలయం సిబ్బంది కాపలా




పెన్ పవర్ EXCLUSIVE ఎఫెక్ట్




**వై రామవరం,పెన్ పవర్, సెప్టెంబర్ 1** :జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు మండలంలో ప్రవహిస్తున్న సెలయేర్ల వద్ద సచివాలయం సిబ్బందిని కాపలా పెట్టినట్లు ఎంపీడీవో తెలిపారు. భారీ వర్షాలకు ఉధృతంగా ప్రవహిస్తున్న సెలయేర్లు అనే శీర్షికన పెన్ పవర్ దినపత్రికలో ఆదివారం వెలువడిన కథనంపై అధికారులు స్పందించారు. మండలంలో ఉన్న దేవరమడుగుల వద్ద ఉన్న పెద్దేరు, సిరిమెట్ల వద్దఉన్నా కన్నేరు, యార్ల గడ్డ వద్ద ఉన్న గురమంద కాలువ, పాతకోట కాలువ వద్ద సచివాలయం సిబ్బందిని కాపలా పెట్టినట్లు ఎంపీడీవో తెలిపారు. భారీ వర్షాల కారణంగా ఎవరు బయటకు వెళ్లరాదని, వసతి గృహాలలో విద్యార్థుల అప్రమత్తంగా ఉండేందుకు ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని, గర్భిణీ స్త్రీలు పక్కనే ఉన్న ఆసుపత్రులలో గాని, ఏఎన్ఎం సబ్ సెంటర్లో గాని చేరుకోవాలని అన్నారు. పొంగి ప్రవహిస్తున్న కాలువల వద్దకు వెళ్లరాదని అన్నారు. పాడుబడిన భవనాలు పూరి పాకలలో పిడుగులు పడే సమయంలో ఉండరాదు అని అన్నారు. పీహెచ్సీలలోను ఏఎన్ఎం సబ్ సెంటర్లలోనూ మందులు అందుబాటులో ఉంచుకోవాలని సిబ్బందికి సూచించారు.పాడేరు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో హెల్ప్ లైన్ నెంబర్ 08935293 48 అత్యవసర పరిస్థితులలో ఫోన్ చేసి సహాయం పొందవచ్చని అన్నారు.

# జగన్ పాలన పారద్రోలడానికి పవన్ కళ్యాణ్ సేవలు రాష్ట్రానికి అవసరం: మంత్రి నిమ్మల



- పెనుమదంలో ఘనంగా పవన్ కళ్యాణ్ పుట్టినరోజు ముందస్తు వేడుకలు
- రక్తదాన శిబిరం, మొక్కలు నాటడం సేవా కార్యక్రమాలు ప్రారంభించిన మంత్రి నిమ్మల

**పోడూరు, పెన్ పవర్, సెప్టెంబర్ 1:**రాక్షస పాలన పోలిన జగన్ పాలన పారద్రోలాలన్నా.. రాష్ట్రంలో ఎన్డీఏ ప్రజాపాలన రావాలన్నా జనసేన అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సేవలు రాష్ట్రానికి ఎంతో అవసరమని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. పోడూరు మండలం పెనుమదంలో ఆదివారం ముందస్తు పుట్టినరోజు వేడుకల్లో రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి డాక్టరు నిమ్మల రామానాయుడు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని జనసేన పార్టీ నాయకులు బోనం చిన్న బాబుతో కలిసి మంత్రి రామానాయుడు ప్రారంభించారు. స్వచ్ఛందంగా రక్తదానం చేసిన పవన్ కళ్యాణ్ అభిమానులను మంత్రి రామానాయుడు అభినందించారు. కేకును కట్ చేసి అందరికీ పంచారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కౌలు రైతులను గత ప్రభుత్వం ఆదుకోవడానికి ముందుకు రాకపోతే, పవన్ కళ్యాణ్ ముందుకు వచ్చి రైతులను పరామర్శించి, తన స్వంత నిధులను కోట్లాది రూపాయలను కౌలు రైతులకు అందించి ఆదుకున్న అభ్యుదయ భావాలు కలిగిన మహానేత పవన్ కళ్యాణ్ అని మంత్రి తెలిపారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్ సారధ్యంలో ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్లు పెంపు, యువతకు డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయుల పోస్టులకు తొలి సంతకం, అన్న క్యాంటీన్లు, ల్యాండ్ టైటిలింగు రద్దు చేశామన్నారు. రానున్న రోజుల్లో ఇచ్చిన హామీలన్ని నెరవేర్చి రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తామని మంత్రి తెలిపారు. పవన్ కళ్యాణ్ కు ఒకరోజు ముందుగా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతున్నామని ఆయన నిండు నూరేళ్లు హాయిగా ఉండాలని, రాష్ట్రానికి సేవలు మా అందరికీ ధైర్యాన్ని ఇవ్వాలని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు.

**భవిష్యత్తు బంగారమయం..**

భవిష్యత్తు బంగారుమయం కావాలని, ఆయురారోగ్యాలతో సంతోషకర జీవితం కలిగి ఉండాలని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. పెనుమదం గ్రామానికి చెందిన సొసైటీ మాజీ అధ్యక్షుడు, టిడిపి రైతు విభాగం జిల్లా కార్యదర్శి,సీనియర్ నాయకుడు రాచకొండ విశ్వనాథం(పెదబాబు), వర్ధనిల దంపతుల కుమారుడు సాయి శివ శ్రీరామ్ శ్వేత సూర్య నాగలక్ష్మి నవదంపతులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. పెనుమదం గ్రామ సర్పంచి తానేటి బాబురావు ఎంపీటీసీ సభ్యుడు మానేపల్లి శ్రీధర్, టిడిపి మండల అధ్యక్షుడు గొట్టుముక్కల సూర్యనారాయణ రాజు,

-4లో

# ప్రాణ ఆస్తి నష్టం జరగకుండా చర్యలు

**● జిల్లా కలెక్టర్ ఎ ఎస్ దినేష్ కుమార్**

**గంగవరం/ పాడేరు,పెన్ పవర్,సెప్టెంబర్ 01:** మరో మూడు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు.శనివారం రాత్రి 11:30 గంటల నుండి అర్ధరాత్రి ఒంటిగంట వరకు ఎస్పీ, ఐటీడీఏల ప్రాజెక్టు అధికారులు, జిల్లా మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు.అదేవిధంగా ఆదివారం మధ్యాహ్నం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని ఆదేశించారు.మండల, డివిజన్ స్థాయిలో ఐటీడీఏ స్థాయిలో జిల్లా స్థాయిలో కంట్రోల్ రూములు ఏర్పాటు చేసి 24 గంటలు పని చేసే విధంగా విధులు కేటాయించారు.ఎటువంటి ప్రాణ నష్టం,ఆస్తి నష్టం,పశు నష్టం జరగకుండా అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు.పాడు పడిన భవనాలు,పాడుపడిన పాఠశాలలో అంగన్వాడీ కేంద్రాలు, మట్టి ఇల్లు గుర్తించి ఆయా ప్రాంతాలలో మరింత అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.అదేవిధంగా పాడైన కల్వర్టులు,లో లెవెల్ కల్వర్టులు,పాడైన విద్యుత్ స్తంభాలను గుర్తించి తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.బండ రాళ్లు జారిపడే అవకాశం ఉన్నందున ఘాట్రోడ్లలో రాత్రిపూట ప్రయాణాలను నిషేధించాలని ఆదేశించారు.వాహనాల పార్కింగ్కు తగు చర్యలు తీసుకొని ప్రయాణికులకు సమస్యలు లేకుండా చూడాలన్నారు.అన్ని ఆసుపత్రిలో అత్యవసర మందులు సిద్ధం చేసుకోవాలన్నారు.

**జరగబోవు నష్టాలను ముందే గుర్తించండి**

ప్రమాదం సంభవించిన తర్వాత నివేదికలు తయారు చేసే కంటే జరగబోవు ప్రమాదాలను నష్టాలను ముందే గుర్తించాలని కలెక్టర్ సూచించారు.అందుకు తగ్గ ఏర్పాట్లలో భాగంగా అందిన సమాచారాన్ని గ్రామస్థాయికి కన్వర్ట్ చేసి సంబంధిత గ్రామాలలో విస్తృత ప్రచారంగా ఉంచాలన్నారు.తద్వారా సాధారణ సమాచారం అందించే కంటే ప్రత్యేకమైన సమాచారాన్ని సంబంధిత గ్రామాలకు చేరవేయడం సులువవుతుందన్నారు.

అందులో భాగంగా, గ్రామస్థాయిలో ఉన్న కల్వర్టులలో పాడైన కల్వర్టులు, లో లెవెల్ కల్వర్టులు, కాజ్ వేలు, మట్టి నిర్మాణాలు, కచ్చా గృహాలు, పాడైపోయిన ప్రభుత్వ ప్రైవేటు భవనాలు, పాఠశాలలు, అంగన్వాడీలను గుర్తించి ప్రొఫార్మ సిద్ధం చేయడం ద్వారా ఒక డాక్యుమెంటేషన్ తయారవుతుందని,దాని ప్రకారం భవిష్యత్తులో ఎటువంటి నష్టాలు జరగకుండా చేపట్టవచ్చని కలెక్టర్ సూచించారు. మండలం,సచివాలయం, హాబిటేషన్,నిర్మాణ శైలి, నిర్మాణ వయసు,ప్రస్తుత స్థితి, సురక్షితమా కాదా మొదలగు అంశాలతో ప్రొఫార్మాలను సచివాలయ సిబ్బంది ద్వారా సేకరించి డాక్యుమెంటేషన్ చేయాలని ఆదేశించారు. కల్వర్టు కూలిపోతే ఏ ఏ గ్రామాలకు నష్టం వాటిల్లుతుంది,ఎంతమంది ప్రజలు సమస్యను ఎదుర్కొంటారు,అటువంటి పరిస్థితుల్లో వారిని ఎక్కడ సురక్షిత ప్రాంతాలకు చేర్చాలి లాంటి వివరాలు పొందుపరచాలన్నారు. తద్వారా ఆయా ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి నష్ట నివారణకు చర్యలు తీసుకోవచ్చని కలెక్టర్ సూచించారు.



# హెల్త్&వెల్ నెస్ సెంటర్ దుస్థితి - పట్టించుకోని అధికారులు

**వై రామవరం, పెన్ పవర్, సెప్టెంబర్ 1 :** పరిశుభ్రతతో ఉండవలసిన హెల్త్ అండ్ వెల్ నెస్ సెంటర్ లో పశువుల మల మూత్రాలతో దర్శనమిస్తున్న దుస్థితి ఇది.

వివరాల్లోనికి వెళితే మండలంలోని చామగడ్డ గ్రామములో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో 17.50 లక్షల రూపాయలు ఖర్చుతో హెల్త్ అండ్ వెల్ నెస్ సెంటర్ ను నిర్మించారు. గత ప్రభుత్వ హయాంలో దీని నిర్మాణ పనులను సంబంధిత కాంట్రాక్టర్ పూర్తి చేసినట్లు తెలిపారు. సార్వత్రిక ఎన్నికల నోటిఫికేషన్ వస్తుందనే ఉద్దేశంతో గత మార్చి రెండో తేదీన దీన్ని ప్రారంభోత్సవం చేసినట్లు





శిలాఫలకం లో ఉందని గ్రామస్తులు తెలిపారు. కానీ నాటి నుండి నేటి వరకు హెల్త్ అండ్ వెల్ నెస్ సెంటర్ లో సిబ్బంది రాలేదని, పని చేసిన దాఖలాలు కూడా లేవని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. సిబ్బంది సెంటర్ ను తెరవకపోవడంతో పశువులు,మేకలు వర్షాలకు అరుగులు ఎక్కి ఉంటున్నాయని తెలిపారు. ఈ సెంటర్ ను బంది గడ్డలో గ్రామ సచివాలయం దగ్గర్లో కట్టి ఉంటే ఉపయోగకరంగా ఉండేదని గ్రామస్తులు అంటున్నారు. బంది గడ్డలో గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడిచే ఆశ్రమ పాఠశాల,వసతి గృహం ఉందని తెలిపారు.ప్రజలకు ఉపయోగపడాలనే ఉద్దేశంతో లక్షలాది రూపాయలతో నిర్మించిన హెల్త్ అండ్ వెల్ నెస్ సెంటర్ ను ఉపయోగములోనికి తీసుకు రావలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని గ్రామస్తులు అధికారులకు విన్నవించుకుంటున్నారు.



# స్కూల్స్ కు, కాలేజీలకు సెలవు ప్రకటించిన కలెక్టర్.

**అమలాపురం పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్,సెప్టెంబర్ 1::**జిల్లా వ్యాప్తంగా సెప్టెంబర్ 2న భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో జిల్లాలోని అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు, జూనియర్ కళాశాలలు, డిగ్రీ కళాశాలలకు సెప్టెంబర్ 2 సోమవారం సెలవు ప్రకటిస్తున్నట్టు జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు.

# మంత్రి సుభాష్కు సన్మానం

**కాజులూరు,పెన్పవర్,సెప్టెంబర్1:**రామచంద్రపురం పట్టణ లారీ యూనియన్ కార్యాలయంలో ఆదివారం లారీ ఓనర్స్ ,వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో రాష్ట్ర కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ను యూనియన్ సభ్యులు ఘనంగా సన్మానించారు.ముందుగా ఆయనకు జ్ఞాపికను అందించి,దుశ్శాలువాతో సత్కరించారు. ఈకార్యక్రమంలో జనసేన నాయకులు పోలిశెట్టి చంద్రశేఖర్, లారీ ఓనర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ జి.చక్రవర్తి,నియోజకవర్గం నాయకులు,పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# వర్షాలు, వరద సహాయ కార్యక్రమాల్లో కూటమి శ్రేణులు భాగస్వాములు కావాలి మంత్రి నిమ్మల

● పెనుమదంలో ముంపు పొలాలను పరిశీలించిన మంత్రి నిర్మల



**పోడూరు, పెన్ పవర్, సెప్టెంబర్ 1:**వర్షాలు వరద ముంపు సమయాల్లో చేసే సహాయ కార్యక్రమాలను అధికార యంత్రాంగం తో పాటు టిడిపి, జనసేన, భాజపా (కూటమి) శ్రేణులు భాగస్వాములు కావాలని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు నాయకులు కార్యకర్తలు పిలుపునిచ్చారు.ఆదివారం పోడూరు మండలం పెనుమదం గ్రామంలో భారీ వర్షాలకు ముంపుకు గురైన వరి పొలాలను రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు పరిశీలించారు. అక్కడ రైతులతోను మంత్రి మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో భారీ వర్షాలు వరద పరిస్థితిపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గంట, గంటకు సమీక్షలు చేస్తూ ప్రాణ,,ఆస్తి నష్టం జరగకుండా అవసరమైన అన్ని సహాయ చర్యలపై జిల్లా కలెక్టర్లకు, జిల్లా ఎస్పీలకు ఆదేశాలు ఇస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో ఏ ఏ జిల్లాలో ఏఏ గ్రామాలలో వరద ప్రభావిత నష్టం వాటిల్లుతుందో వివరాలను ముఖ్యమంత్రిగా తెలుసుకుని, ఎక్కడా ప్రాణనష్టం,అస్థినష్టం జరగకూడదని ముఖ్యమంత్రి ఆదేశాలు జారీచేశారని మంత్రి తెలిపారు. నది పరివాహక, లోతట్టు,లంక ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని ప్రభావిత అధికార యంత్రాంగాన్ని ఆదేశించామన్నారు.క్షేత్రస్థాయిలో షట్టర్సు, గేట్లు వంటి పనితీరును ఎప్పటికప్పుడు పరిశీలన చేయాలని సంబంధిత అధికారి యంత్రంగాన్ని ఆదేశించమన్నారు.

బియ్యం, నిత్యవసర సరుకులు, కూరగాయలు, గ్యాస్ తదితర సామాగ్రిని సిబ్బందితో రెవెన్యూ అధికారులు సిద్ధం చేసుకోవాలన్నారు. అవసరమైన చోట పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసుకుని అల్పాహారం,భోజనం,మంచినీటి సరఫరా దరిద్రం మౌలిక సదుపాయాలు కల్పించాలని ముఖ్యమంత్రి సూచించారని మంత్రి తెలిపారు. గోదావరి ఏటిగట్టు పటిష్టతకు ఇసుక బస్తాలను, సర్వేబాదులను, వేదురు తడికలు, అవసరమైన సామాగ్రిని సిద్ధం చేయాలన్నారు. వరద ముంపు ప్రాంతాలలో నెలలు నిండిన గర్భిణీ స్త్రీలను, దీర్ఘవ్యాధి గ్రస్తులను,బెడ్ రెస్ట్ తీసుకుంటున్న పేషెంట్లను గుర్తించి దగ్గరలో ఉన్న ప్రభుత్వ హాస్పిటల్లో జాయిన్ చేయాలని ఆదేశించామన్నారు. అనుకోని ఇబ్బందులు తలెత్తితే సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు అన్ని విధాలుగా సన్నద్ధతగా ఉండేలా అధికార యంత్రాంగానికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామన్నారు. ప్రజలు ఎంతో అవసరమైతేనే గాని బయటకు రావద్దని, అత్యవసర పనులు ఉన్నప్పుడే బయటకు వచ్చి పనులు త్వరగా ముగించుకుని ఇంటికి చేరాలని మంత్రి రామానాయుడు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి జి సత్యనారాయణ, పెనుమదం గ్రామ సర్పంచి తానేటి బాబురావు ఎంపీటీసీ సభ్యుడు మానేపల్లి శ్రీధర్, టిడిపి మండల అధ్యక్షుడు గొట్టుముక్కల సూర్యనారాయణ రాజు, టిడిపి గ్రామ అధ్యక్షుడు కడల ఆంజనేయులు, పాలకొల్లు నియోజవర్గ సమన్వయ కమిటీ సభ్యుడు దేవరపు దొరబాబు, కార్యదర్శి నోటికి శ్యాంబాబు, టిడిపి జిల్లా నాయకులు పెనుమత్స రామభద్ర రాజు, టిడిపి బూత్ కన్వీనర్లు సత్యనారాయణ బోసుపాములు నాగరాజు గెద్దాడ రాంబాబు, రాజు, టిడిపి సోషల్ మీడియా ప్రతినిధి నా వరకు రవి, మాజీ ఎంపీపీ కొల్లు రామారావు, నరసింహారావు, విఏఏలు, రైతులు పాల్గొన్నారు.

## లోతట్టు గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

\- పంచాయితీ సర్పంచ్,పిట్టారామారావు





**వి.ఆర్.పురం పన్.పవర్. సెప్టెంబర్.1:**భారీ తుపాను కారణంగా శబరి,గోదావరి,నదులు ఉధృతంగా పొంగి ప్రవహిండంతో మండలంలోని చిన్నమట్టపల్లి పంచాయితీ పరిధిలోని గుండు గూడెం,చింతరేగుపల్లి,తదితర గ్రామాల ప్రజలు,అప్రమత్తంగా ఉండాలని,చిన్నమట్టపల్లి పంచాయితీ సర్పంచ్,పిట్టారామారావు,కోరారు.అనంతరం గ్రామస్థులుతో మాట్లాడారు.భద్రాచలం గోదావరి ప్రస్తుతం 31 అడుగులు ఉన్నది.భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నదని,వాతావరణంశాఖ తెలిపింది.లోతట్టు గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉంటూ ఎప్పటికప్పుడు సమాచారము తెలుసుకోవాలని,ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో కోటంజయరాజు,పిట్టారాముడు,సోడి రామారావు,మడివి దుర్గారావు,సవలం దుర్గాప్రసాద్,కోటం పాండురాజు,కట్టి రామారావు,సోడి విజయ్ కుమార్,ఉయక లక్ష్మణరావు,మడివి బాలరాజు,మడివి నాగరాజు,పిట్టా శంకర్ పిట్టా బజారు,కుంజా బజారు,కొరి సత్యనారాయణ, కట్నం రమేష్,సోడి రవి, పిట్టాశివాజీ,తదితరులు పాల్గొన్నారు.

## జె.సి.పి.సహాయంతో వంతెనపై మ్కొద్దులు తొలగింపు

\- రేఖపల్లి పంచాయితీ సర్పంచ్ పూనెం సరోజిని





**వి.ఆర్.పురం పెన్.పవర్.సెప్టెంబర్.1**

మూడు రోజుల నుండి భారీవర్షాలు పడటంతో కొండల నుండి వరదనీరు రావడంతో అన్నవరం,ఉమ్మడివరం, గ్రామాల మధ్యఉన్న వంతెనపై వరదరావడంతో గ్రామాల నుండి వచ్చిపోయే వాహదారుల రాకపోకలు నిలిచిపోయాయి.ఈవిషయం తెలుసుకున్న రేఖపల్లి పంచాయితీ సర్పంచ్,పూనెం సరోజిని,హుటాహుటీన చేరుకొని,జెసిపి మాట్లాడి జెసిపి సహయంతో అన్నవరం వంతెనపై అడ్డుగా ఉన్న మ్కొద్దులను తొలగించారు.మండలంలోని వచ్చి పోయే వాహనదారులు,ప్రజలు పంచాయితీ సర్పంచ్, పూనెం సరోజిని,కు కృజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సెక్రెటరీ శివప్రసాద్,సిపిఎం బృందం,పోలీసు సిబ్బంది.తదతరులు పాల్గొన్నారు.

## జగన్ పాలన పారద్రోలడానికి పవన్ కళ్యాణ్ సేవలు రాష్ట్రానికి అవసరం: మంత్రి నిమ్మల

- 3 పేజి తరువాయిది

టిడిపి గ్రామ అధ్యక్షుడు కడల ఆంజనేయులు, పాలకొల్లు నియోజవర్గ సమన్వయ కమిటీ సభ్యుడు దేవరపు దొరబాబు, కార్యదర్శి నుటికుర్తి శ్యాంబాబు, టిడిపి జిల్లా నాయకులు పెనుమత్స రామభద్ర రాజు, టిడిపి బూత్ కన్వీనర్లు తంగెళ్ల సత్యనారాయణ, బోసుపాములు నాగరాజు గెద్దాడ రాంబాబు, రాజు, టిడిపి సోషల్ మీడియా కన్వీనర్ నామవరపు రవికుమార్, మాజీ ఎంపీపీ కొల్లు రామారావు, నరసింహారావు, విఏఏలు, రైతులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండండి



**డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ జమాల్ బాషా**

**గంగవరం/ పాడేరు, పెన్ పవర్, సెప్టెంబర్ 01:** సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జమాల్ బాషా సూచించారు.ప్రస్తుతం కురుస్తున్న వర్షాలు తగ్గుముఖం పట్టిన తర్వాత సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉందని, వాటిని నివారించేందుకు ఈ క్రింది చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రతి ఒక్కరూ త్రాగునీటిని కాచి వడపోసి చల్లారిన తర్వాత మాత్రమే త్రాగవలెను ప్రతిరోజు ఇంటి యందు అప్పటికప్పుడు తయారు చేసినటువంటి ఆహారమును మాత్రమే భుజించవలెను.వండినటువంటి ఆహారము పై శుభ్రమైన మూతలను ఉంచవలెను.మీ ఇంటి యందు దోమలు కానీ ఈగలు కానీ మరి మరి ఏ క్రిమి కీటకాలు లేకుండా ఇంటిని శుభ్రముగా ఉంచుకొనవలెను. వంట చేయుటకు ముందు ,భోజనం చేయుటకు ముందు, మరియు మలవిసర్జనకు వెళ్లి వచ్చిన తర్వాత చేతులను శుభ్రముగా కడుక్కోనవలెను.ప్రతి ఒక్కరూ బయట ప్రదేశంలో వండినటువంటి వంటలను గాని , చిరు తినలను (జంక్ ఫుడ్) గాని తినుటకు వీలైనంతవరకు దూరముగా ఉండుటకు ప్రయత్నించవలెను.ప్రతి దినము ఇంటిలోని వారందరూ శుభ్రముగా స్నానం చేసి ఉతికిన బట్టలను ధరించవలెను.ప్రతిరోజు విడిచిన బట్టలను శుభ్రముగా ఉతికి బాగా ఆరిన తర్వాత వాటిని ధరించవలెను.మీ ఇంటి యందు వృద్ధులు గాని, చిన్న పిల్లలు గాని, మరియు గర్భిణీ స్త్రీలు గాని, బాలింతలు గాని ఉన్న యెడల వారు చల్లటి గాలిలో కానీ, మరియు వానలోకాని, తడవకుండా తగు జాగ్రత్తలు తీసుకొని వారు అనారోగ్యానికి గురికాకుండా చూచుకోవలెను.మీ ఇంటి పరిసరములను ఎలాంటి చెత్త మరియు చదరములు లేకుండా పరిశుభ్రముగా ఉంచుకొనవలెను.మీ ఇంటి చుట్టుపక్కల నీరు నిల్వ ఉన్న ఎడల ఆ నీటి గుంటలను మీరు మట్టితో కప్పి వేయవలెను లేనియెడల వాటిని మరమ్మతు చేయుటకు మీ గ్రామ కార్యదర్శి గాని, సర్పంచ్ గాని ,సంబంధిత వార్డు మెంబర్లకు గాని తెలిపి నీటి గుంటలు లేకుండా చేసుకొనవలెను. మీ ఇంటి నందు గాని, మీయొక్క పరిసరములలో గాని, పాత టైలర్ లో గాని, టెంకాయ చిప్పల్లో గాని, పాత వాటర్ బాటిల్స్ లో కానీ లేక పాత రోళ్ళు మరియు ఇతర ఏ సామాగ్రిలోనైనా నీరు నిలువ ఉండకుండా చూచుకొనవలెను. ఒకవేళ నీరు ఉన్న యెడల వాటిని వెంటనే తొలగించి ఆ పాత్రను కానీ మరియు వ్యర్థ పదార్థములు గాని ఎప్పటికప్పుడు తొలగించవలెను.వైద్య ఆరోగ్యశాఖ వారు ప్రతి శుక్రవారం తలపెట్టినటువంటి ఫ్రైడే డ్రైడే కార్యక్రమంలో మీరు ఆరోగ్యశాఖ వారు అందించినటువంటి సూచనలను మరియు సలహాలను తప్పక పాటించి దోమల నివారణకు మీ వంతు సహాయ సహకారములను అందించవలసిన గా కోరడమైనది.మీ ఇంటిలోనికి దోమలు ప్రవేశించకుండా ప్రతిరోజు సాయంత్రం 6 గంటలకు మీ ఇంటి తలుపులను మరియు కిటికీలను మూసి వేయవలెను. మీకు వ్యక్తిగత పరిరక్షణ కొరకు మీ ఇంటి యందు ప్రకృతిలో లభించినటువంటి వేపాకుతో పొగ వేసుకునుట వలన మీరు దోమ కాటుకు గురికాకుండా రక్షణ పొందగలరు.మీరు రాత్రిపూట పడుకునేటప్పుడు పూర్తి శరీర రక్షణ కొరకు ఫుల్ హాండ్స్ కలిగినటువంటి దుస్తులను ధరించవలెను.మీ ఇంటి ఎందు కానీ మరియు మీ చుట్టుపక్కల వారికి గాని ఎవరికైనా జ్వరముగాని వాంతులు కానీ మరియు బేదులు ( విరేచనములు) కానీ మరియు ఏ ఇతర సమస్య వచ్చిన ఎడల వెంటనే స్థానికముగా ఉన్న ఆశా కార్యకర్తకు గాని ,ఏఎన్ఎం నాకు గాని ,మరియు ఎం ఎల్ హెచ్ పి వారికి గాని వెంటనే తప్పకుండా సమాచారంను అందించవలెను.మీకు ఎలాంటి ఆరోగ్య సమస్య ఉన్న దగ్గరలోని పీహెచ్ సి లేక యుహెచ్ సి లేక మరియే ఇతర ప్రభుత్వ వైద్యశాల యందు కానీ సమాచారం ఇచ్చి మీ యొక్క ఆరోగ్యమును కాపాడుకోవలసిందిగా కోరడమైనది.

## బాధితులకు ఆర్థిక సహాయం చేసిన ఎన్నారై పి. సంతోష్.





**ఏలేశ్వరం, పెన్ పవర్, సెప్టెంబర్ 1:** మండల పరిధిలోని రెండు కుటుంబాలకు చెందిన బాధితులకు అమెరికాకు చెందిన ఎన్నారై పి. సంతోష్ దంపతులు ఆర్థిక సాయాన్ని అందించినట్లు వివేకానంద సేవా సమితి ట్రస్ట్ అధ్యక్షుడు మైరాల నాగేశ్వరరావు తెలిపారు. మండల పరిధిలోని లింగంపర్తి గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన యజమాని పక్షవాతానికి గురవడంతో ఇల్లు కదవని పరిస్థితుల కుటుంబం ఉంది. అలాగే ఇటీవల ఏలేశ్వరం పట్టణంలో అగ్ని ప్రమాదానికి గురై నిరాశ్రయులు అయిన కుటుంబానికీ అమెరికాకు చెందిన పి. సంతోష్ దంపతులు 10 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించినట్లు నాగేశ్వరరావు ఆదివారం తెలిపారు.వివేకానంద సేవాసమితి ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించబడిన ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సెక్రటరీ కదలి సత్యనారాయణ, యర్రవరం గ్రామస్తులు అడపా సుబ్రహ్మణ్యం, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు పితాని వెంకట్ షెడ్యూల్



**పెనుమంట్ర, పెన్ పవర్, సెప్టెంబర్ 01:** ఆచంట శాసనసభ్యులు పితాని సత్యనారాయణ తనయుడు పితాని వెంకట్ నేడు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలలో పాల్గొనే షెడ్యూల్ ఈ క్రింది విధంగా ఉంది.

ఉదయం మార్టేరు 09:00, ఆచంట 10:00, పెనుగొండ 11:00, పోడూరు 01:00 సాయంత్రం పెనుగొండ కాలేజీ 04:00, సిద్ధాంతం 05:00, గ్రామాలలో జరిగే జన్మదిన వేడుకల్లో పాల్గొంటారు.

కావున జనసేన,బిజెపి,తెలుగుదేశం నాయకులు,కార్యకర్తలు అభిమానుల పాల్గొనవలసిందిగా పితాని కార్యాలయం కోరింది.

## ఏలేరు జలాశయంలో పెరుగుతున్న నీటి నిల్వలు.



**ఏలేశ్వరం, పెన్ పవర్, సెప్టెంబర్ 1:** తుఫాన్ కారణంగా ఏలేరు పరివాహక ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు ఏలేరు జలాశయంలో క్రమేపి నీటి నిల్వలు పెరుగుతున్నాయి. ప్రాజెక్ట్ ఎం.ఇ.ఇ. పట్టాభి రామన్న చౌదరి తెలిపిన వివరాల ప్రకారం, ఏలేరు పరివాహ ప్రాంతాల్లో ఆదివారం ఉదయానికి 28 మిల్లీమీటర్ల వర్షపాతం కురిసిందన్నారు. 86.5 6 మీటర్ల స్థాయిలో 24.11 టిఎంసిల సామర్థ్యం గల ఏలేరు రిజర్వాయర్ కు, ఎగువ ప్రాంతాల్లో కురిసిన వర్షాలకు 9, 957 క్యూసెక్కుల వరద నీరు జలాశయంలోకి వచ్చి చేరుతుందన్నారు. దీంతో 18.51 టిఎంసి ల కు నీటి నిల్వలు చేరుకున్నాయన్నారు. అయితే ఆదివారం సాయంకాలనికి ఇన్ఫ్లోస్ తగ్గి 5 ,189 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరు తుండడంతో 83.90 మీటర్ల స్థాయిలో18.94 టీఎంసీలకు నీటి నిల్వలు చేరుకున్నాయన్నారు. కాగా ఏలేరు ఎడమ కాలువ ద్వారా 300 క్యూసెక్కుల నీటిని నిరంతరాయంగా విడుదల చేస్తున్నామని ప్రాజెక్ట్ ఎ.ఇ.ఇ. తెలిపారు.

## రామ కృష్ణ మిషన్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం







**గంగవరం/ రంపచోడవరం, పెన్ పవర్ ,సెప్టెంబర్ 1:** రామకృష్ణ మిషన్ గిరిజన సంచార వైద్య శాల అధ్వర్యంలో రంపచోడవరం గ్రామ శివారులో గల గిరిజన సంచార వైద్యశాలలో ఆదివారం వైద్య శిభిరం .నిర్వహించినట్లు రామ కృష్ణ మిషన్ కార్యదర్శి స్వామి పరిజ్ఞేయనందజీ మహారాజ్ తెలిపారు. ఈ వైద్య శిబిరంలో డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ దాసరి ఉమ మహేష్, డాక్టర్ ఎస్. సంపత్ కుమార్ పాల్గొని సుమారు 120మందికి వైద్య సేవలు అందించినట్లు స్వామీజీ తెలిపారు. ఈ వైద్య శిబిరం లో అవసరం అయిన వారికి 50మందికి రక్తపరీక్షలు, 05 గురికి థైరాయిడ్ పరీక్షలు, , 07గురికి, ఫిజియథెరపీ లు, 07గురుకి ఎక్స్ రే లు, ఇద్దరికి ఇసిజి లుచేసినట్లు స్వామీజి తెలిపారు. రామ కృష్ణ మిషన్ అందిస్తున్న వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని, స్వామీజీ కోరారు.రోగులకు, సహాయకులు కు అన్నదానం నిర్వహించినట్లు స్వామీజీ తెలిపారు. ఈ వైద్య శిబిరంలో క్యాంప్ కో - ఆర్డినేటర్ కానుమోను శ్రీనివాస్, , వాలంటీర్ దాసరి పెద్ద అప్పారావు మరియు సిబ్బంది పాల్గోన్నారు .

# పంటలను ముంచేసిన కిన్నెరసాని వాగు

- రోడ్లను ధ్వసం చేసిన భారీ వర్షం
- వెంటనే స్పందించి కుక్కునూరు తహశీల్దార్,ఎంపిడిఓ





**పెన్ పవర్ న్యూస్ సెప్టెంబర్ 1:**శనివారం రాత్రి కురిసిన భారీ వర్షానికి కుక్కునూరు మండలంలోని సీతారామ నగరాన్ని కిన్నెరసాని వాగు అతలాకుతలం చేసింది.గ్రామానికి నష్టం చేయకపోయినా పంటపొలాలలు తీవ్రంగా దెబ్బతిన్నాయి.ముఖ్యంగా వరి, పత్తి,మినుము,మిరప వంటి పంటలను వాగు ముంచెత్తింది.దెబ్బతిన్న పంటల పరిశీలనకు వచ్చిన తహశీల్దార్,ఎంపీడీఓ కు నీళ్లు తప్ప పంటలు కానరాలేదు.పరిస్థితి ని గమనించిన తహశీల్దార్ వెంటనే అగ్రికల్చర్ డిపార్ట్మెంట్ ను పంట నష్టంపై రిపోర్ట్ చేయాలని ఆదేశించారు.కోతకు గురైన రోడ్డును వెంటనే పూడ్చాలని సెక్రటరీ,ఇంజినీరింగ్ అసిస్టెంట్ ను ఆదేశించారు.రోడ్డు మరమ్మతుల కొరకు మండల పరిషత్ నిధులు కేటాయించాలని ఎంపీపీ ని కోరారు.గ్రామంలోకి కిన్నెరసాని వాగు వాటర్ వస్తే కుటుంబాలను పునరావాస కేంద్రానికి తరలించాలని వారికి భోజన సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు.పరిస్థితిని ఎప్పటికప్పుడు తెలియజేయలని స్థానికి విఆర్ఏ లకు సూచించారు.

# వెలగపల్లి వంతెన పైనుండి ప్రవహిస్తున్న కాలువను పరిశీలించిన ఏఎస్పి...

- జగదీశ్ అడహళ్లి,ఐపీఎస్.





**దేవీపట్నం,పెన్ పవర్,సెప్టెంబర్1:** మండలంలో వెలగపల్లి గ్రామం వద్ద రహదారిలో ఉన్న వంతెన పై నుండి వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తూ ఉండటం తో రంపచోడవరం ఏ.ఎస్పి జగదీశ్ అడహళ్లి,ఐపీఎస్ వెలగపల్లి ప్రాంతాన్ని సందర్శించి వంతెన పై నుండి ఎవరు ప్రయాణించకుండా అక్కడ పోలీస్ పికెట్ ఏర్పాటు చేసి వంతెనకు ఇరువైపులా వాహనాలు రాకపోకలు జరగకుండా చెక్క దుంగలను ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా రంపచోడవరం ఏ.ఎస్పి జగదీశ్ అడహళ్లి,మాట్లాడుతూ భారీ వర్షాల కారణంగా ఏజెన్సీ ప్రాంతంలో వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. కావున ఎవరూ కాలువలు,వాగులు,చెరువులు,వద్దకు వెళ్లోద్దని అదే విధంగా చేపల వేటకు కూడా వెళ్లకూడదని తెలియజేసారు.

# సిపిఎస్ రద్దు కోరుతూ కొవ్వూరులో ఏపిటీఎఫ్ ఆధ్వర్యంలో నిరసన




**కొవ్వూరు, పెన్ పవర్, సెప్టెంబర్ 1:**సిపిఎస్, జిపిఎస్, యూపిఎస్ విధానాలు ఏవీ వద్దంటూ కేవలం పాత పెన్షన్ మాత్రమే కావాలంటూ కొవ్వూరు సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద ఆదివారం మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఏపిటీఎఫ్ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించినట్లు ఆ శాఖ తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు దున్నా దుర్గారావు, ప్రధాన కార్యదర్శి ప్రత్తి సువర్ణరాజులు తెలిపారు. ఈ నిరసన ప్రదర్శనలో తాళ్లపూడి, నిడదవోలు, దేవరపల్లి, గోపాలపురం, కొవ్వూరు మండలాల నుండి ఏపిటీఎఫ్ కార్యకర్తలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. సిపిఎస్, జిపిఎస్, యూపిఎస్ విధానాలు ఏ విధంగానూ ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు ఆమోదయోగ్యం కావని జిల్లా అధ్యక్షులు దున్నా దుర్గారావు తెలిపారు. పాత పెన్షన్ విధానం అమలు చేసే వరకు పోరాటం చేస్తూనే ఉంటామని ప్రధాన కార్యదర్శి పి.సువర్ణరాజు తెలిపారు. పాల్గొన్న ఉపాధ్యాయులు పాత పెన్షన్ అమలు చేయాలంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో తాళ్లపూడి మండల ప్రధాన కార్యదర్శి వై.శంకరం, కృష్ణ, థామస్, కారింకి శ్రీనివాసరావు, వెంకటేశ్వరరావు, జిల్లా సెక్రటరీ అనిత తదితరులు ఉన్నారు.

# వంక వారి గూడెం కల్వర్టు కు తాత్కాలిక మరమ్మత్తులు





- పోలవరం ఎమ్మెల్యే సిరి బాలరాజు మధ్యాహ్నం పరిశీలించారు సాయంత్రానికి మరమ్మత్తులు పూర్తి
- సమీప గ్రామాల గిరిజనులు బాలరాజుకు అభినందనలు

**జీలుగుమిల్లి, పెన్ పవర్, సెప్టెంబర్ 1:**గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు గాను వంక వారి గూడెం కల్వర్టు కొట్టుకుపోవడంతో దానికి తాత్కాలిక మరమ్మత్తులు చేపట్టి నట్లు పోలవరం ఎమ్మెల్యే సిరి బాలరాజు అన్నారు. ఆదివారం వంకావారిగూడెం కల్వర్టును అధికారులతో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రహదారి గుండా నిత్యం అనేక వాహనాలు వెళుతుంటాయని అన్నారు. చిన్నపాటి వర్షానికే ఈ కల్వర్టు కొట్టుకుపోయి రాకపోకలకు ఇబ్బందులకు గురవుతుంటుంది. కనుక దీర్ఘకాలిక కలవర్టును నిర్మించేందుకు కృషి చేస్తానని అన్నారు. అదేవిధంగా నష్టపోయిన పంటలను గుర్తించి నష్టపరిహారం వచ్చేలా ఈ ప్రభుత్వం చూస్తుందని అన్నారు. ఎమ్మెల్యే బాలరాజు మధ్యాహ్నం కల్వర్టును పరిశీలించి సాయంత్రం కి మరమ్మత్తులు చేసి వాహన రాకపోకలు తిరిగేలా చేశారని గిరిజనులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎమ్మెల్యే వెంటనే స్పందించినందుకు పలువురు అభినందించారు .ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి ,డ్వా మా పిడి ఏ రాము ,పంచాయతీ రాజ్ డి ఈ సీతయ్య, తహసిల్దారు బి సందీప్ గౌడ్ ,విఆర్ఓ డి అశోక్, సిపిఎం మండల కార్యదర్శి తెల్లం దుర్గారావు, ఆటో యూనియన్ గౌరవ అధ్యక్షులు దేవుడు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# నేడు అన్ని విద్యాసంస్థలకు సెలవు

- జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్

**గంగవరం/ పాడేరు,పెన్ పవర్,సెప్టెంబర్ 01:**జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో ఈ నెల 2వ తేది సోమవారం అల్లూరి సీతారామరాజు జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలకు సెలవు ప్రకటిస్తూ జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లా పరిధిలోని అన్ని ప్రభుత్వ,ప్రైవేటు ఎయిడెడ్ పాఠశాలలకు,ప్రభుత్వ శెలవు దినముగా ప్రకటిస్తున్నట్లు తెలిపారు.ప్రైవేట్ పాఠశాలలు కూడా విధిగా సెలవు ఇవ్వాలని,ఎటువంటి తరగతులు నిర్వహించరాదని తెలిపారు.విద్యార్థుల తల్లిదండ్రులు సెలవును గమనించి పిల్లలను పాఠశాలకు పంపించరాదని సూచించారు.ఎట్టి పరిస్థితులలోనూ పిల్లలు వాగులు గడ్డలు దాటరాదని కలెక్టర్ సూచించారు.



# విద్యార్థుల సంక్షేమం పట్ల అప్రమత్తంగా ఉండాలి



- పెద్దాపురం తహసీల్దార్ వెంకటలక్ష్మి

**పెద్దాపురం, పెన్ పవర్, సెప్టెంబర్ 1:** విద్యార్థుల సంక్షేమం పట్ల వార్డెన్లు అప్రమత్తంగా ఉండాలని పెద్దాపురం తహసీల్దార్ సీహెచ్. వెంకటలక్ష్మి ఆదేశించారు. భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పట్టణంలోని ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలను ఆదివారం ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వసతి గృహాల్లో విద్యార్థుల సంఖ్య, మౌలిక వసతులు, సౌకర్యాలపై వార్డెన్లను అడిగి తెలుసుకున్నారు. అనంతరం తహసీల్దార్ వెంకటలక్ష్మి మాట్లాడుతూ ప్రస్తుతం సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్న నేపథ్యంలో విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలన్నారు. కాచి చల్లార్చిన నీటిని త్రాగాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డీటీ టి. కాంతారావు, తదితరులు పాల్గొన్నారు.

# నోటి ఆరోగ్యం పై జాగ్రత్తలు అవసరం...

- ఎమ్మెల్యే నల్లమిల్లి..

**అనపర్తి,పెన్ పవర్,సెప్టెంబర్ 1.** సమాజంలో ప్రతి ఒక్కరు నోటి ఆరోగ్యం పై దృష్టి పెట్టి జాగ్రత్తలు తీసుకోవాలని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. అనపర్తి మండలంలో గత నెల రోజులుగా శ్రీ మూలారెడ్డి చారిటబుల్ ట్రస్ట్, జిఎస్ఎల్ మెడికల్ కాలేజ్ %డ% హాస్పిటల్ వారి సౌజన్యంతో దాదాపు కోటి రూపాయలు వ్యయంతో



నిర్వహించే మూడు రోజుల దంత వైద్య శిబిరాన్ని పొలమూరు శ్రీదేవి కళ్యాణ వేదిక వద్ద ఆయన ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ

వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్, జిఎస్ఎల్ హాస్పిటల్ మధ్య కుదిరిన ఒప్పందంలో భాగంగా ప్రతీ ఒక్కరికీ ఓరల్ హెల్త్ అందించాలనే ఉద్దేశ్యంతో ఛైర్మన్ గన్ని భాస్కరరావు ఆధ్వర్యంలో దాదాపు కోటి రూపాయల వ్యయంతో ఒక పైలట్ ప్రాజెక్టుగా అనపర్తి మండలంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. వైద్యం అవసరమైన వారందరికీ సుమారు 70 మంది డెంటల్ వైద్య నిపుణులతో సుమారు 70 వేల మందికి పైగా వైద్య పరీక్షలు నిర్వహించామని వారిలో 13 వేల మందికి వైద్య సేవలు అవసరమని ఈ రోజు నుండి మూడు రోజుల పాటు జిఎస్ఎల్ వైద్య నిపుణుల పర్యవేక్షణలో వైద్య సేవలు అందిస్తామని తెలిపారు.

ఆదివారం నుండి 3 రోజుల పాటు క్యాంపు నిర్వహించి పేసెంట్లకు చికిత్స అందించడం జరుగుతుందన్నారు. అవసరమైన వారికి దాదాపుగా 15 – 25 వేల రూపాయలు విలువగల పళ్ళ సెట్లు ఉచితంగా వేయడం జరుగుతుందని తెలిపారు. ప్రజలందరూ ఈ అవకాశన్ని వినియోగించుకుని ఆరోగ్యవంతంగా ఉండాలని కోరారు. కోరిన వెంటనే ఈ కార్యక్రమాన్ని ఇక్కడ చేయడానికి పెద్ద మనసుతో అంగీకరించిన జిఎస్ఎల్ ఛైర్మన్ గన్ని భాస్కరరావుకి మరియు డెంటల్ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ సునీల్ కి ,వైద్య సిబ్బందికి, డెంటల్ స్టూడెంట్స్ కి రామకృష్ణారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

## వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సాయం అందజేసిన మానవత స్వచ్ఛంద సేవా సంస్థ



**తాళ్ళపూడి, పెన్ పవర్, సెప్టెంబర్ 1:**పుట్టుకతోనే హార్మోన్ల అసమతుల్యతతో బాధపడుతూ నెలకు అయ్యే వైద్య ఖర్చులు సుమారుగా 20 వేల రూపాయలు అవుతుండగా మెడిసిన్, వైద్య ఖర్చులు భరించలేని స్థితిలో ఉన్న పెద్దేవం గ్రామ వాసి యండపల్లి చంద్రశేఖర శ్రీనివాసు(14)కు మెడిసిన్, వైద్య ఖర్చులకు మానవత సేవా సంస్థ ఆధ్వర్యంలో 6 వేల రూపాయలు ఆర్థికసాయం అందజేయడమైనదని సంస్థ అధ్యక్షులు అంకెం సురేష్ తెలిపారు. కష్టాలు, బాధలు, ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడమే సంస్థ ధ్యేయమని, విద్య, వైద్య ఖర్చులకు సంస్థ అధిక మొత్తంలో ఖర్చు చేస్తుందని తెలిపారు. సంస్థ సెక్రటరీ రాజశేఖర్ మాట్లాడుతూ కష్టాల్లో ఉన్నవారి ఒక్క కన్నీటి బొట్టునైనా తుడవడమే మానవత ధ్యేయమని, ప్రస్తుత సమయం సంస్థకు సభ్యత్వాల నమోదు సమయమని మానవతావాదులందరూ స్పందించి రూ.600 చెల్లించి సంస్థ కార్యక్రమాలలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అప్పన వీర హనుమంతరావు, కొప్పాక వెంకటేశ్వరరావు, గెద్దం సాయిబాబా, సాయన సుబ్బారావు, వల్లభని వీర్రాజు, టి.ఎన్.బి.గుప్తా, గంధం మునేశ్వరరావు, యండపల్లి సూర్యనారాయణ, యండపల్లి రాధాకృష్ణ, అనీల్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నూకాలమ్మ పసర పండుగ ఉత్సవం



**పెద్దాపురం, పెన్ పవర్, సెప్టెంబర్ 1:** పెద్దాపురం మండలం కాండ్రకోట గ్రామంలో కొలువై ఉన్న నూకాలమ్మ అమ్మవారి పసర పండుగ ఉత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ప్రతీ సంవత్సరం అమ్మవారికి జరిగే ఉత్సవాలలో ఈ పసర పండుగ ఉత్సవం ఒకటి. ఈ పండుగను రైతుల పండుగ అని కూడా కూడా పిలుస్తారు. రైతులు తమ పొలాల్లో వరి నాట్లు పూర్తయిన తర్వాత నూకాలమ్మ అమ్మవారి ఆలయంలో ఈ పండుగ నిర్వహిస్తారు. గ్రామంలో ఉన్న రైతులు తొలుత వారి ఇళ్ళల్లో అమ్మవారికి భక్తిపూర్వకంగా సమర్పించిన నైవేద్యాన్ని అమ్మవారి ఆలయం నుంచి మంగళ వాయిద్యాల నడుమ గ్రామంలోని ప్రతీ ఇంటికి వచ్చే ఆసాది స్వాముల బుట్టలో ఆ అమ్మవారి నైవేద్యం సమర్పించారు. పంటలు సమృద్ధిగా పండాలని, దేశం సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు.

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



- కొండవాగులు దాటొద్దు
- ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి సింహాచలం

**గంగవరం/ రంపచోడవరం, పెన్ పవర్, సెప్టెంబర్ 1:** బంగాళాఖాతంలో వాయుగుండం ప్రభావం వల్ల భారీ వర్షాలు కురిసి కాల్వలు పొంగుతున్న సందర్భంగా కాలువలు దాటే ప్రజలు చాలా అప్రమత్తంగా ఉండాలని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం కోరారు. ఆదివారం గంగవరం మండలంలోని నెల్లిపూడి కాలువ, అడ్డతీగల మండలంలోనూ వట్టిగడ్డ కాల్వ, పలుకురాతిపాలెం కాల్వ, రాజవొమ్మంగి మండలంలోని జడ్డంగి గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రాజెక్ట్ అధికారి ఆగస్మికంగా పర్యటించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బంగాళాఖాతంలోని వాయుగుండం ప్రభావం వల్ల భారీ వర్షాలు కురుస్తున్న సందర్భంగా ఏజెన్సీలోని కాలువలు ఎక్కువగా పొంగుతున్నాయని కాలువలు దాటే ప్రజలు వర్షాలు తగ్గేదంతవరకు ఎట్టి పరిస్థితులను కాలువలు దాటవద్దని కోరారు. కాలువలు దాటి ప్రాంతాలలో కొంతమంది సిబ్బందిని ఎక్కడికి అక్కడ ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన అన్నారు. వర్షాలు పడే సమయంలో ప్రజలు అవసరాన్ని బట్టి బయటికి రావాలనన్నారు. ప్రకృతి వైపరీత్యాలు



ఎదుర్కొనేందుకు అధికార యంత్రాంగం ఎప్పటికప్పుడు సిద్ధంగా ఉన్నామని ఆయన అన్నారు. భారీ వర్షాలు సందర్భంగా రంపచోడవరం సబ్ కలెక్టర్ కార్యాలయంలోనూ, ఐటీడీఏ కార్యాలయంలోనూ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. అనంతరం జడ్డంగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రాజెక్ట్ అధికారి పరిశీలించడం జరిగింది. ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎంతమంది రోగులో ఉన్నది అదేవిధంగా ఎంతమంది వైద్యాధికారులు ఉన్నది, ఎంతమంది సిబ్బంది ఉన్నది ఆయన ఆరా తీశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వివిధ రకాలైన మందులు ఎప్పటికప్పుడు అందుబాటులో పెట్టాలని సూచించారు. ఎవరైనా రోగులు ఆసుపత్రికి వచ్చిన వెంటనే వైద్య పరీక్షల నిర్వహించి ఆయా వ్యాధులకు ఉచిత మందులు సరఫరా చేయాలని ఆయన అన్నారు. ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎంతమంది గర్భిణీ స్త్రీలు ఉన్నది ఆయన ఆరా తీశారు. ఆయన వెంట తాహసిల్దార్ సత్యనారాయణ, శ్రీనివాసరావు డిప్యూటీ తాహసిల్దార్ ఎ. ఏ సత్యనారాయణ అదేవిధంగా ఆయా మండలాలకు సంబంధించిన అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా రక్త దాన శిబిరం




**అమలాపురం రూరల్, పెన్ పవర్, సెప్టెంబర్,1:**ఈ నెల 2 వ తేదీన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పుట్టిన రోజు సందర్భంగా చెయ్యేరు లో త్సవటపల్లి నాగభూషణం ఆధ్వర్యంలో బ్లడ్ డొనేషన్ క్యాంప్ నిర్వహించనున్నారు. దానికి మద్దతుగా ముందురోజు సెప్టెంబర్ 1న చెయ్యేరు లో సుమారు 25 కార్లతో చెయ్యేరు నుంచి కాట్రేనికోన నుండి ముమ్మిడివరం వరకూ భారీ ర్యాలీ నిర్వహించి పవన్ కళ్యాణ్ కి ఘనంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చెయ్యేరు జనసైనికులు , నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పాలస్తీనా ప్రజలపై ఇజ్రాయెల్ చేస్తూ్తన్న మరణకాండను ఆపాలి

- సిఐటియు డిమాండు




**కాకినాడ.పెన్ పవర్ సెప్టెంబర్ 1 :** వరల్డ్ ఫెడరేషన్ ఆఫ్ ట్రేడ్ యూనియన్స్ (డబ్ల్యూ.ఎఫ్.టి.యు) ప్రపంచ కార్మిక సంఘాల సమాఖ్య పిలుపుమేరకు సిఐటియు ఆధ్వర్యంలో సామ్రాజ్యవాద వ్యతిరేక ఆందోళన కాకినాడ మసీదు సెంటర్లో నిర్వహించారు ఈ సందర్భంగా సిఐటియూ జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజకుమార్,జిల్లా ఉపాధ్యక్షులు

కే సత్తిరాజు మాట్లాడుతూ, ప్రపంచ శాంతికి అమెరికా, నాటో దేశాల సామ్రాజ్యవాదం విఘాతం కలిగిస్తుందన్నారు.ఇజ్రాయిల్ దురాక్రమణ వల్ల ఇప్పటికి 40000 మంది పాలస్తినా పౌరులు మరణించారని,ఇందులో మహిళలు చిన్నపిల్లలే 20వేల మంది పైగా ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అమెరికా ఆయుధ సంస్థల లాభాలకు మూడవ ప్రపంచ దేశాలలో నిత్యావసరాల ధరలు పెరుగుతున్నాయని, ముడి సరుకు రవాణాకు అంతరాయం కలగడంతో పరిశ్రమలు నడవక నిరుద్యోగం పెరుగుతుందని, మొత్తంగా ప్రపంచ ఆర్థిక వ్యవస్థలు సంక్షోభంలోకి నెట్టబడుతున్నాయని విమర్శించారు. బిజెపి మతోన్మాద పార్టీ అధికారంలోకి రాగానే భారత అలీన విదేశాంగ విధానానికి తిలోదకాలు ఇచ్చి గాజా ప్రజలపై జరిగే యుద్ధంలో ఇజ్రాయెల్ సైన్యానికి ఆయుధాలు సరఫరా చేసి దేశప్రతిష్టను మంటగలుపుతుందన్నారు. ఇందు కోసమే భారత డిఫెన్స్ సెక్టార్ని ప్రేవేటికరణ చేసిందని గుర్తుచేశారు. అమెరికా, నాటో దేశాలు సిరియా,లిబియా, ఇరాక్ వంటి అనేక దేశాల్లో అంతర్యుద్ధాలను సమర్థిస్తూ ఆయుధాలు అందిస్తుందన్నారు. పాకిస్థాన్ ఉగ్రవాదులు చేతుల్లో పేలే ప్రతీ తూటా మేడ్ ఇన్ అమెరికా నుండి వస్తుందని గుర్తుచేశారు.ప్రపంచ కార్మికవర్గం ఈ సామ్రాజ్యవాద యుద్దాలను వ్యతిరేకించాలని, ప్రపంచ శాంతికై నిలబడాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి చంద్రమళ్ళ పద్మ, జిల్లా కోశాధికారి మలకా రమణ, ఏపీ.ఎం.ఎస్.ఆర్.యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చివుకుల వెంకటరావు, సిఐటియు రూరల్ కన్వీనర్ టి.రాజా, వర్కింగ్ కమిటీ సభ్యులు మేడిశెట్టి వెంకటరమణ, జిజిహెచ్ మెస్ వర్కర్స్ యూనియన్ నాయకులు అనపర్తి ఏడుకొండలు, అమరావతి మినీ గూడ్స్ యూనియన్ నాయకులు నాగరాజు, యునైటెడ్ టీచర్స్ ఫెడరేషన్ నాయకులు చంద్రశేఖర్, ఎస్.ఎఫ్.ఐ నాయకురాలు చెక్కల అమృత, వేణి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ



**కాకినాడ.పెన్ పవర్ సెప్టెంబర్ 1 :**స్థానిక రమణయ్యపేటలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ జన్మదినోత్సవ వారోత్సవాలలో భాగంగా విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ జరిగింది. ఈ సందర్భంగా ఇ%శీ%డుగల ప్రసాద్ నాయుడు మాట్లాడుతూ రాజకీయాలను ప్రక్షాళన చేయాలని, సుపరిపాలన అందివ్వాలని, ప్రజాసేవలో తరిద్దామనే ఆశలు, ఆశయాలతో పవన్ కళ్యాణ్ ప్రజా జీవితంలోకి అడుగు పెట్టారని అన్నారు. ఆ దిశగా ఇప్పటికే తన మంత్రిత్వ శాఖల పరిధిలో మార్పులకు శ్రీకారం చుట్టారని అన్నారు. గ్రంధాలయ విశ్రాంతి అధికారి చింతపల్లి సుబ్బారావు మాట్లాడుతూ ఆశేష జనావళిని ప్రభావితం చేయగల వ్యక్తిగత ఆకర్షణ ఉన్న పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వారోత్సవాలలో భాగంగా రోజుకొక సేవా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న అడబాల ట్రస్ట్ సేవలు అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, కుమార్ యాదవ్, ఎస్. శ్రీ నగేష్, పి సూర్యనారాయణ, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా వరసిద్ధి వినాయక నవరాత్రులు

- జనసేన నాయకులు పేరు బాబు
- గణపతి నవరాత్రుల ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ



**కాకినాడ.పెన్ పవర్ సెప్టెంబర్ 1 :**సర్పవరం నుండి పనసపాడు వెళ్లే ప్రధాన రహదారి లో ఉన్న వినాయక నగర్ లో శ్రీ వరసిద్ధి వినాయక స్వామి ఆలయంలో వరసిద్ధి వినాయక స్వామివారి నవరాత్రులు సందర్భంగా ఆహ్వాన శు భ పత్రికను మాజీ బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్, జనసేన నాయకులు, ఆలయ ధర్మకర్త దినవహి పేర్రాజు( పేరుబాబు) ఆవిష్కరించడ జరిగినది. నవరాత్రులకు సంబందించి రాతముహూర్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా పేరుబాబు మాట్లాడుతూ ప్రతి ఏడాది ఎంతో ఘనంగాఅంగరంగ వైభవంగా ఈ గణపతి నవరాత్రులను నిర్వహించడం జరుగుతుందని, ఈ నవరాత్రుల్లో ఒక్కో రోజు ఒక్క సాంస్కృతిక కార్యక్రమం నిర్వహించడం భారీ ఎత్తున మహాఅన్నసంతర్పణ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.భక్తులు ఈ కార్యక్రమాల్లో పాల్గొని స్వామి తీర్ద ప్రసాదాలు స్వీకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయకమిటీ సభ్యులు అద్దాల సూరిబాబు, వెలుగుబంటి ఈశ్వరరావు, వెలిచేటి ప్రసాధ్, దినవహి వెంకట రాజేష్, దినవహి గణేష్ పాల్గొనడం జరిగినది.

# ప్రకృతి పరిరక్షణ మొక్కలతోనే సాధ్యం

- జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొలిశెట్టి సత్యనారాయణ



**కాకినాడ.పెన్ పవర్ సెప్టెంబర్ 1 :**ప్రకృతిలో వున్న జీవ వైవిధ్యాన్ని పరిరక్షించే బాధ్యత ప్రతి పౌరుని మీద వుందని అందుకు ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటాలని జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొలిశెట్టి సత్యనారాయణ (సత్య) పేర్కొన్నారు.పీపుల్స్ వరల్డ్ కమీషన్ ఆన్ డ్రాఫ్ట్ అండ్ ఫ్లడ్ (పి డబ్ల్యూ సి డి ఎఫ్) ఆధ్వర్యాన రామన్ మెగాసెసే అవార్డు గ్రహీత రాజేంద్ర సింగ్ ప్రెసింగ్ పిలుపు మేరకు ప్రెసింగి ఆదినారాయణ ఆధ్వర్యంలో డిప్యూటీ ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ పుట్టిన రోజు సందర్భంగా జె ఎన్ టి యు ప్రాంగణం లో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వ హించారు. సంస్థ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమం నందు తొలుతగా జె ఎన్ టి యు వైస్ చాన్సలర్ మురలీకృష్ణ ఛాంబర్ లో ప్రకృతి రక్షణ మానవాళి సంరక్షణ అంశంపై చర్చా వేదిక జరిగింది. అనంతరం ముఖ్య అతిథిగా పాల్గొన్న బొలిశెట్టి సత్య నారాయణ మొక్కను నాటి ప్రసంగించారు. పవన్ జన్మదినం పర్యావరణ పరిరక్షణకు అంకితంగా ఉండాలన్న ఆశయంతోడిసెంబర్ వరకు మొక్క లు నాటే కార్యక్రమం నిరంతరం జరపాలన్నారు.పర్యావరణ ప్రాజెక్ట్ పై నిరంతర అధ్యయ నం పౌర సేవ కొనసా గాలని సూచించారు. కాకినాడ ముంపు కు గురికాకుండా నివారణ కోసం యాక్షన్ ప్లాన్ అవసరం వుందన్నారం కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు చిలుకూరి రామ్ కుమార్ పౌర సంఘం కన్వీనర్ దూసర్లపూడి రమణరాజు పరివర్తన కార్యదర్శి వి రామకృష్ణ చిక్కాల సుబ్రహ్మణ్యం యం ఏ తాజుద్దీన్ ఆకుల ప్రవీణ్ కుమార్ కె గంగరాజు పి రాజేశ్వరి సురేష్ రాణా మరియా పుప్పాల నరసింహ రావు సత్యవతి కళ్యాణ్ వినోద్ రమేష్ కుమార్ శ్రీనివాస్ అనంత వర్మ రాం మంతెన సుజాత సురేష్ నాయుడు రజినీ అజయ్ కుమార్ ఈశ్వరి రత్నమాల పాల్గొన్నారు.

# భాష,సంస్కృతి రెండు కళ్ళుగా భావించాలి-మాజీ మంత్రి చిక్కాల




**కాకినాడ.పెన్ పవర్ సెప్టెంబర్ 1 :**తెలుగు భాష సంస్కృతులకు ప్రపంచ స్థాయిలోనే ఒక గుర్తింపు ఉందని మాజీ. మంత్రి చిక్కాల రామ చంద్రరావు అన్నారు. ఫిలాంత్రోపిక్ సొసైటీ ఆఫ్ ఇండియా వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ అద్దంకి రాజా యోనా ఆధ్వర్యంలో జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత తోటకూర సాయిరాం కృష్ణ అధ్యక్షతన కాకినాడలోని రోటరీ క్లబ్ లో ఆదివారం ఉదయం తెలుగు భాష దినోత్సవం, ఉపాధ్యాయ దినోత్సవం ఏర్పాటయింది. ముఖ్యఅతిథిగా విచ్చేసిన మాజీ మంత్రి చిక్కాల మాట్లాడుతూ తెలుగు భాష కోసం అందునా వ్యవహారిక భాష కోసం గిడుగు రామ్మూర్తి పంతులు చేసిన సేవలను ఆయన కొనియాడారు. మాతృభాషను నేర్చుకోవాలని తద్వారా మన సంస్కృతి సాంప్రదాయాలు కలకాలం సజీవంగా ఉండిపోతాయని ఆయన వెల్లడించారు. సభాధ్యక్షులు తోటకూర సాయిరాం కృష్ణ మాట్లాడుతూ తెలుగు భాషను పరిపుష్టం చేయడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమైంది అన్నారు. భాష వర్థిల్లడానికి గురువుల కృషి వెలకట్టలేనిదని అన్నారు. మంచి సమాజాన్ని తయారు చేయడానికి ఉపాధ్యాయులు చేస్తున్న సేవ మరువలేనిదని గురువులందరికీ సర్వేపల్లి రాధాకృష్ణన్, అబ్దుల్ కలాం వంటి వారు ఆదర్శప్రాయులని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో లయన్ డాక్టర్ బడే గోవిందర రావు, సామాజిక వేత్తలు డా. రాయవరపు సత్యభామ, డా. మానికిరెడ్డి సత్యనారాయణ, సైకాలజిస్ట్ నందిక మహాలక్ష్మి కుమార్, డా. తురగా సూర్యా రావు తదితరులు పాల్గొని తమ సందేశాన్ని అందించారు. అనంతరం పలువురు ప్రముఖులకు తెలుగు తేజం జాతీయ పురస్కారాలతోనూ కొంతమంది ఉపాధ్యాయులను మెరిటోరియస్ టీచర్ జాతీయ పురస్కారంతోను జ్ఞాపిక, ప్రశంశా పత్రానిచ్చి ఘనంగా సత్కరించారు.

# పాత పెన్షన్ పునరుద్ధరించండి

- కాకినాడ సిటీ ఎమ్మెల్యే కొండబాబుకి సి.పి.ఎస్.ఉద్యోగుల వినతి

**కాకినాడ.పెన్ పవర్ సెప్టెంబర్ 1 :**2004 తర్వాత నియమితులయిన రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల కు పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరుతూ సీపీ ఎస్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి వెంకటేశ్వర రావు ను కలిసి కోరారు.గతంలో టీడీపీ ప్రభుత్వ హయాంలో ఉద్యోగుల కు ఫ్యామిలీ పెన్షన్, గ్రాటుఇటీ లు కలిపించి ఉద్యోగులను ఆదుకున్నారు అని,అదే విధంగా ఉద్యోగుల కు రిటైర్మెంట్ పెన్షన్ కలిపించాలని కోరారు.గత వైసీపీ ప్రభుత్వం ఉద్యోగుల ను అన్ని రకాలుగా మోసం చేసిందని,వారంలో రద్దు చేస్తామని నాన్చుతూ చివరకు జి.పి.ఎస్.అంటూ మరో మోసపూరిత పెన్షన్ విధానాన్ని ఉద్యోగుల మీద రుద్దడం జరిగింద ని,ప్రశ్నించిన ఉద్యోగుల మీద

కేసులు పెట్టి వేధించారని సంఘ నాయకులు ఆవేదన వ్యక్తంచేశారు.జి.పి.ఎస్. విధానాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు గజిట్ నోటిఫికేషన్ రాకుండా నిలిపివేయడం ఉద్యోగులకు ధైర్యాన్ని ఇచ్చిందని ఉద్యోగులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకుని వచ్చారు.రానున్న అసెంబ్లీ సమావేశాల్లో పాత పెన్షన్ మీద ఉద్యోగుల మీద పెట్టిన పోలీసు కేసుల మీద చర్చించి ఉద్యోగులకు న్యాయం చేయాలని ఎమ్మెల్యేను కోరగా ఆయన సానుకూలంగా స్పందించారు.ఎమ్మెల్యే ను కలసిన వారిలో జిల్లా అధ్యక్షులు ఎస్.కె.వి.బాషా,ప్రధాన కార్యదర్శి డీ.వెంకటేశ్వరరావు,అసోసియేట్ అధ్యక్షులు నూకరాజు,రాష్ట్ర కార్యదర్శి లు చింతా నారాయణ మూర్తి, అలీమ్ లు ఉన్నారు.



# దోహా ప్రపంచ తెలుగు సదస్సుకు సన్ మూర్తి కి ఆహ్వానం



**కాకినాడ.పెన్ పవర్ సెప్టెంబర్ 1 :** నగరానికి చెందిన ప్రముఖ సామాజిక విశ్లేషకులు, రచయిత, వక్త సన్ మూర్తి కి నవంబర్ 22, 23 తేదీలలో ఖతార్ రాజధాని దోహాలో జరగబోవు 9వ ప్రపంచ తెలుగు సాహితీ సదస్సుకు ఆహ్వానం అందింది. ఆంధ్ర కళావేదిక (దోహా) అమెరికా తెలుగు సాహిత్య వేదిక, వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా సంయుక్త నిర్వహణలో జరిగే తెలుగు సదస్సుకు అధ్యక్షులు వెంకప్ప భాగవతుల ఆహ్వాన పత్రాన్ని పంపించారు. సాహిత్య రంగంలో అనేక రచనలు చేయడంతో పాటు వివిధ డాక్యుమెంటరీ చిత్రాలను నిర్మించిన సన్ మూర్తికి సదస్సులో పాల్గొనే అవకాశం రావడం పట్ల విశాఖ రచయితలు, కళాకారులు అభినందనలు తెలిపారు. దోహా లో ఎం ఐ ఈ ఎస్ పి పి యూనివర్సిటీ ఆడిటోరియం, ద కమర్షియల్ ఎవెన్యూ లో ఈ సదస్సు జరగనుంది. గతంలో ఢిల్లీ తెలుగు అకాడమీ అవార్డుతో పాటు రాష్ట్ర ప్రభుత్వ యువజన అవార్డు, నెహ్రూ యువ కేంద్ర అవార్డు, అంతర్జాతీయ స్థాయిలో బ్యాంకాక్ లో ఉత్తమ లీడర్షిప్ అవార్డు, ఢిల్లీ కి చెందిన వివిధ సంస్థలచే జాతీయ, అంతర్జాతీయ అవార్డులు పొందిన సన్ మూర్తి ప్రతిభను గుర్తిస్తూ అనేక సంస్థలు ఇప్పటికే ఆయనను అతిథిగా, వక్తగా ఆహ్వానించడం జరుగుతుంది. సామాజిక రాజకీయ విశ్లేషకుడిగా ప్రముఖ పాత్ర పోషిస్తున్న సన్ మూర్తి కి ఆహ్వానం లభించడం పట్ల వివిధ పౌర సంస్థల ప్రతినిధులు అభినందనలు తెలిపారు.

## పడమటీది నాటకం పుస్తకం ఆవిష్కరణ



**కాకినాడ.పెన్ పవర్ సెప్టెంబర్ 1 :**జగ్గంపేటకి చెందిన ప్రముఖ కవి మిరప మహేష్ కవిత్వం పడమటీది నాటకం పుస్తకం ఆవిష్కరణ కార్యక్రమం సెప్టెంబర్ ఒకటవ తేదీ ఆదివారం ఉదయం కాకినాడ పిఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల సెమినార్ హాల్ నందు ప్రముఖ రచయిత అద్దేపల్లి ప్రభు అధ్యక్షతన జరిగింది.ఈ కవితా సంపుటిని ప్రముఖ సాహితీవేత్త, కవి మోకా రత్నరాజు ఆవిష్కరించగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రసిద్ధ విమర్శకులు,కవి గుంటూరు లక్ష్మీ నరసయ్య, పుస్తక సమాలోచన సుంకర గోపాల్ చేశారు అనేకమంది కవులు,సాహితీవేత్తలు,
శ్రేయోభిలాషులు, బంధుమిత్రుల సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమమంలో వక్తలు మాట్లాడుతూ దళిత బహుజన అస్థిత్వవాదం,వివక్షలు ఎదుర్కొంటున్న బడుగు బలహీనవర్గాలకు బాసటగా నిలిచే కవిత్వం ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో కవులు రామవరపు రాజా, ర్యాలీ శ్రీనివాసు, రహిముద్దిన్,బడుగు జోగేష్, ఆడబాల జగపతి,కళాశాల హిందీ,సంస్కృత భాషా విభాగ అధిపతులు బుజ్జి, హరిరామ ప్రసాద్ పాల్గొన్నారు.

## పలువురికి ఎమ్మెల్యే వేగుళ్ళ పరామర్శ



**మండపేట.పెన్ పవర్. సెప్టెంబర్1:**మండపేట పట్టణం, మండపేట మండలం మరియు రాయవరం మండలాలలో ఇటీవలె మరణించిన పలువురి కుటుంబ సభ్యులను ఆదివారం శాసన సభ్యులు వేగుళ్ళ జోగేశ్వరరావు గారు పరామర్శించారు. ఇటీవలె మరణించిన మండపేట పట్టణం 2వ వార్డులో కురాకుల భాగ్యరాజు (అబ్బు), 12వ వార్డులో భీరక కాసులమ్మ, 16వ వార్డులో బత్తిన విష్ణు, మండపేట మండలం, అర్తమూరు గ్రామంలో కవులూరి శివ, రాయవరం మండలం, కురకాళ్ళపల్లి గ్రామంలో పంపన వీరవెంకట సత్యనారాయణ, కూర్మాపురం గ్రామంలో వల్లూరి సత్తిరాజు, ములకల వీరబాబు గార్ల కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ పరామర్శలలో ఎమ్మెల్యే గారి వెంట జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ నల్లమిల్లి వీర్రెడ్డి, తేతల వెంకటరెడ్డి, కర్రీ సత్యనారాయణ రెడ్డి (జంబయ్య), కాయల సత్తిరాజు, దొంతంశెట్టి శ్రీనివాసు, పైడి అప్పారావు, బీరక సంజీవరావు, సాంబశివరావు, సోమశేఖర్, గనిశెట్టి బాబి, వంక సూరిబాబు, పొలమూరి శ్రీను, గారపాటి హరికృష్ణ, చుంద్రు అచ్చుతరావు, మల్లేష్, కాదా ప్రభాకరరావు, ఇళ్ళ శ్రీనివాస్, సూరంపూడి శ్రీనివాస్, మేడిశెట్టి మహేశ్వరరావు, గుణ్ణం పనసయమ్మ, పర్వతిన శ్రీనివాసు, పాలచర్ల చిట్టిబాబు, మందపల్లి సతీష్, నడిపిల్లి సతీష్, పైడికొండల ప్రకాష్, తదితర్లు ఉన్నారు.

## వద్దిపర్రులో నక్కల కాలువ పరిశీలన



**పోడూరు, పెన్ పవర్, సెప్టెంబర్ -1:** కొద్ది రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు నక్కల కాలువ ఉధృతంగా ప్రవహించడంతో ఆదివారం పోడూరు తహసిల్దార్ సయ్యద్ మౌలాన ఫాజిల్ స్థానిక నాయకులు అధికారులతో కలిసి కాలువను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారీ వర్షాలకు కాలువ ఉధృతంగా ప్రవహించడంతో వద్దిపర్రు నక్కల కాలువ వంతెన వద్ద తూడు, గుర్రపు డెక్క పేరుకుపోవడంతో శనివారం తూడు తొలగింపు చర్యలను చేపట్టామన్నారు. దీంతో కాలువ శుభ్రం కావడంతో నీటి ప్రవాహానికి అడ్డు లేకపోవడంతో దిగువకు సజావుగా నీరు సాగుతుందన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వద్దిపర్రు తట్టు గ్రామం కావడంతో ఎప్పటికప్పుడు పర్యటించి సమాచారాన్ని అందిస్తున్నామన్నారు. స్థానిక అధికారులను అప్రమత్త చేశామని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచి వడ్లపాటి రాజేంద్రప్రసాద్, ఎంపీటీసీ సభ్యురాలు విప్పర్తి శారద, ఎంపీటీసీ మాజీ సభ్యుడు శీలం శ్రీనివాసరావు (వాసు), ఆర్ఐ కందుల రాంబాబు, స్థానిక విఆర్వోలు వీఆర్ఏలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి కరాటే పోటీలలో ప్రతిభ సాధించిన డా.ఏపీజే అబ్దుల్ కలామ్ స్కూల్ విద్యార్థులు





**తాళ్ళపూడి, పెన్ పవర్, సెప్టెంబర్ 1:**రాష్ట్ర స్థాయి కరాటే పోటీలలో మండలంలోని అన్నదేవరపేటకు చెందిన డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలామ్ యూపీ స్కూల్ విద్యార్థులు విజేతలుగా నిలిచి స్వర్ణ, రజిత పథకాలు సాధించారని స్కూల్ డైరెక్టర్ డి.స్వామి తెలిపారు. రాష్ట్ర స్థాయి కరాటే అసోసియేషన్ ఆధ్వర్యంలో తాడేపల్లిగూడెంలో నిర్వహించిన కరాటే పోటీలకు వివిధ పాఠశాలల నుంచి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలామ్ యూ.పి స్కూల్ కరస్పాండెంట్ డి.ఉదయ్ కిరణ్ మాట్లాడుతూ మా పాఠశాల నుండి 23 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారని అన్నారు. ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.

# సూరంపాలెం ప్రాజెక్ట్ గేట్లు ఎత్తివేత





- పొంగిపొర్లుతున్న కొండవాగులు

**గంగవరం, పెన్ పవర్, సెప్టెంబర్ 1:**మండలంలో గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల తో కొండ వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. ఎడతెరిపి లేని వర్షంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మండలంలోని సూరంపాలెం రిజర్వాయర్ పరిసరాల్లో ,రిజర్వ్ ఫారెస్ట్ లో వర్షాలు అధికంగా కురవడంతో ప్రాజెక్టులకు ఇన్ ఫ్లో పెరుగుతూ ఉంది. ప్రాజెక్టు సామర్థ్యం 105 మీటర్లు కాగా ప్రాజెక్ట్ సామర్థ్యానికి సమాంతరంగా వరదనీరు చేరుతూ ఉండడంతో ప్రాజెక్టులోని మూడు గేట్లు ఎత్తి సుమారు 900 క్యూసెక్కుల నీటిని బురద కాలువపైకి వదిలి వేస్తున్నారు. దీంతో లోతట్టు ప్రాంతాలు జలమయం అవుతున్నాయి. మండలంలోని కన్నేరు పెద్దేరు వాగులు పెద్ద కాలువ తదితర కాలవలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. కొండ వాగులు ఉధృతి పై పోలీసు, రెవెన్యూ యంత్రాంగం అప్రమత్తంగా ఉంటూ ప్రజలను చైతన్య పరుస్తున్నారు.

## వర్షాల నేపథ్యంలో ప్రజా సమస్యల వేదిక రద్దు

- ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి సింహాచలం



**గంగవరం/ రంపచోడవరం, పెన్ పవర్ సెప్టెంబర్ 1 :** సోమవారం జరగవలసిన ప్రజా సమస్యల వేదిక ( గ్రీవెన్స్) భారీ వర్షాల కారణంగా రద్దు చేయడం జరిగిందని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్ట సింహాచలం తెలిపారు. ఆదివారం రంపచోడవరం ఐటీడీఏ అధికారి కట్ట సింహాచలం మాట్లాడుతూ రేపు జరగవలసిన ప్రజా సమస్యల వేదిక ( గ్రీవెన్స్) భారీ వర్షాల కారణంగా రద్దు చేయడం జరిగిందని అదేవిధంగా వర్షాల వలన ఏమైనా సమస్యలో ఉన్న ఎడల దగ్గర్లో ఉన్న మండలల అధికారులకు గానీ ఐటీడీఏ కార్యాలయంలో , సబ్ కలెక్టర్ వారి కార్యాలయంలో ఏర్పాటుచేసిన కంట్రోల్ రూమ్ కి తెలియపరచవచ్చని ఆయన తెలిపారు. వాయుగుండం ప్రభావం వలన భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నందున సమస్యల దరఖాస్తుదారులు కాల్వలు దాటి ఎట్టి పరిస్థితుల రావద్దని అదేవిధంగా ఈ సోమవారం ప్రజా సమస్యల వేదిక ( గ్రీవెన్స్) రద్దు చేయడం జరిగిందని ప్రజల గమనించగలరని ప్రాజెక్ట్ అధికారి తెలిపారు.

## సాయిరామకృష్ణ సేవలు అభినందనీయం




**పెద్దాపురం / సామర్లకోట, పెన్ పవర్, సెప్టెంబర్ 1 :** జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, ప్రముఖ గణితావధాని తోటకూర సాయి రామకృష్ణ సేవలు అభినందనీయమని మాజీ విద్యా శాఖా మంత్రి చిక్కాల రామచంద్రరావు అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకుని కాకినాడ రోటరీ క్లబ్ భవనంలో నిర్వహించిన కార్యక్రమానికి మాజీ మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఫిలాంత్రోఫిక్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి రామచంద్రరావు మాట్లాడుతూ విద్యా ప్రమాణాలు పెంపుదలతో పాటు గణితంలో వివిధ ప్రక్రియల ద్వారా విద్యార్డులు ఉన్నత ప్రమాణాలు పెంపొందించుకొనేందుకు గాను జాతీయ రిసోర్స్ పర్సన్ గా సాయి రామకృష్ణ అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని కొనియాడారు. అంకిత భావంతో విధులు నిర్వహించే వారికి గుర్తింపు దానంతట అదే వస్తుందని ఆయన పేర్కొన్నారు. అనంతరం సాయిరామకృష్ణని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ఫౌండర్ అద్దంకి రాజా యోనా, బడే గోవిందరావు, మాణిక్ రెడ్డి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## పవన్ జన్మదినం సందర్భంగా మొక్కలు పంపిణీ



**పెనుమంత్ర, పెన్ పవర్,సెప్టెంబర్-01:**ఆచంట మండలం వల్లూరులో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా జనసేన పార్టీ నాయకులు సభ్యులు తోట సురేంద్ర ఆధ్వర్యంలో ఆదివారం మొక్కలు పంపిణి చేయడం జరిగింది. ఈ సందర్భంగా జనసేన నాయకులు,ఉమ్మడి పగో జిల్లా సెక్రటరీ చిట్టూరి శ్రీనివాస్ మాట్లాడుతూ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ నిత్యం సమాజం కోసం ఆలోచించే వ్యకి అని అన్నారు. అందుకే పవన్ కళ్యాణ్ పర్యావరణ, అటవీశాఖ బాధ్యతలు తీసుకున్నారు. పవన్ కళ్యాణ్ ఆలోచనలకు అనుగుణంగా, ఆయన సూచనలు మేరకు మొక్కలు పంపిణి కార్యక్రమం చేపట్టామన్నారు. గత నాలుగు రోజులనుండి వేడుకలన్నీ జనసేన నాయుకులు, కార్యకర్తలు సహకారం తో ఎంతో వైభవం జరుగుతున్నాయి అని అన్నారు. ఈ కార్యక్రమం లో జనసేన గ్రామ అధ్యక్షులు కడిమి ఉమా మహేశ్వరస్వామి, జనసేన ఆచంట మండలం ఉపాధ్యక్షులు తోట ఆదినారాయణ, ఆచంట మండలం కార్యదర్శి కాపవరపు రామకృష్ణ, ఆచంట మండలం కార్యదర్శి పంపన శ్రీను, పాఠంశెట్టి సుబ్రమణ్యం, జనసేన పార్టీ వల్లూరు గ్రామ ఉపాధ్యక్షులు కటుంగ వెంకటముత్యం, తోట సాయిబాబా, రుద్రరాజు రాముురాజు, పార్టంశెట్టి నరేష్, గుబ్బల దుర్గారావు మొదలగువారు పాల్గొన్నారు.

## కూచిపూడి నృత్య ప్రదర్శనలో చరిష్య ప్రతిభ



**పెద్దాపురం / సామర్లకోట, పెన్ పవర్, సెప్టెంబర్ 1 :** సామర్లకోట పట్టణానికి చెందిన కోడూరి సత్య చరిష్య వరల్డ్ రికార్డ్ హెూల్డర్ మెడల్ సాధించడం అభినందనీయమని పలువురు ప్రశంసించారు. ఇంటర్నేషనల్ కర్ణాటక్ మ్యూజిషియన్స్ అండ్ డ్యాన్సర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇటీవల వారణాశిలో నిర్వహించిన కూచిపూడి నృత్య కార్యక్రమంలో రావణాకృత శివతాండవం ప్రదర్శనకు గాను చరిష్య వరల్డ్ రికార్డు హెూల్డర్ మెడల్ కైవసం చేసుకుంది. ఈ సందర్భంగా చిన్నారి సత్య చరిష్యను, ఆమె తల్లిదండ్రులు కోడూరి సత్య శివప్రసాద్, రాణిలను పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప, జనసేన పార్టీ కాకినాడ జిల్లా అధ్యక్షుడు తుమ్మల రామస్వామి (బాబు), మున్సిపల్ చైర్మన్ గంగిరెడ్డి అరుణ, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత తోటకూర సాయి రామకృష్ణ, జాతీయ పర్యావరణ మిత్ర అవార్డు గ్రహీత తోటకూర గంగాధర్, తదితరులు అభినందించారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



**జగ్గంపేట, పెన్ పవర్, సెప్టెంబర్ 1 :** జాతీయ రహదారిపై ఆగి ఉన్న ద్విచక్ర వాహనాన్ని వెనక నుంచి బొలెరో వాహనం ఢీకొట్టడంతో వ్యక్తి మృతి చెందిన సంఘటన ఆదివారం జగ్గంపేటలో చోటు చేసుకుంది. దీనికి సంబంధించి జగ్గంపేట పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. అనపర్తికి చెందిన కోనాల సాయిమణికంఠ రెడ్డి(25), కర్రి విజయదుర్గారెడ్డి ద్విచక్ర వాహనంపై అనపర్తి నుండి నర్సీపట్నం వెళుతుండగా మార్గమధ్యలో జగ్గంపేట మండలం రామవరం గ్రామ శివారున పెట్రోల్ బంకు వద్దకు వచ్చేసరికి టాయిలెట్ కోసం రోడ్డు పక్కన ఆగారు. ఈ సమయంలో వెనుక వస్తున్న బొలెరో వాహనం అతివేగంగా వచ్చి వారిని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో సాయి మణికంఠ రెడ్డి అక్కడే మృతి చెందాడు. విజయ దుర్గా రెడ్డికి గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం జగ్గంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడి నుంచి మెరుగైన వైద్యం నిమిత్తం కాకినాడ జిహెచ్ కు తరలించారు. సంఘటనా స్థలాన్ని జగ్గంపేట సిఐ లక్ష్మణరావు, ఎస్సై రఘునాధరావు పరిశీలించారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రఘునాధరావు తెలిపారు.

## డాక్టర్ వైయస్సార్ వర్ధంతి వేడుకలకు తరలిరండి

వైసిపి మండల ఇన్చార్జ్ రఘునాథ్

**గంగవరం, పెన్ పవర్, సెప్టెంబర్ 1:**
దివంగత నేత స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలు మండలంలోని నెల్లిపూడి లో నిర్వహిస్తున్నట్లు వైసిపి మండల ఇన్చార్జ్ సిహెచ్ రఘునాథ్ తెలిపారు. నెల్లిపూడి జంక్షన్ లో గల డాక్టర్ వైఎస్ఆర్ విగ్రహం వద్ద జరిగే కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి హాజరవుతున్నారని, మండలంలోని వైయస్సార్ అభిమానులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు హాజరుకావాలని ఆయన కోరారు.

## నేడు పవన్ జన్మదిన సందర్భంగా మట్టి వినాయక ప్రతిమలు పంపిణీ



**పెనుమంత్ర, పెన్ పవర్,సెప్టెంబర్-01:** పెనుమంత్ర మండలం మార్టేరు, పంచ గ్రామాల జనసేన పార్టీ ఆధ్వర్యంలో పవన్ కళ్యాణ్ జన్మదినం సందర్బంగా నేడు మార్టేరు సెంటర్లో అంబేద్కర్ విగ్రహం వద్ద అడబాల శ్రీను ఆర్థిక సౌజన్యంతో కేక్ కటింగ్ మరియు పర్యావరణాన్ని పరిరక్షించడం కోసం మట్టి వినాయక ప్రతిమలతోనే గణనాథుని పూజలు చేయాలని పవన్ కళ్యాణ్ ఇచ్చిన పిలుపు మేరకు 500 మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేయడం జరుగుతుందని మార్టేరు మరియు పంచ గ్రామాల జనసేన పార్టీ ఆదివారం తెలిపింది. ఈ మధ్యనే అకాల మరణం చెందిన డ్రైవర్ నెల్లి వెంకటేశ్వరరావు కుటుంబానికి రూ.25.00 వేలు అడబాల శ్రీను ఆర్థిక సహాయం చేయడం జరుగుతుందని ఆపార్టీ తెలిపింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి, శాసనసభ్యులు పితాని సత్యనారాయణ తనయుడు, పితాని వెంకట్ విచ్చేస్తారని తెలిపింది. కావున తెలుగుదేశం, బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేకూర్చవలసిందిగా జనసేన పార్టీ కోరింది.